ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -36 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 25 జనవరి 2026



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### 27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ,**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 2లో...



# క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?

### : నగరిలో సీఎం చంద్రబాబు

**నరకాసురుడి లాంటి వ్యక్తి మళ్లీ వస్తే రాష్ట్రం నాశనమవుతుందన్న చంద్రబాబు**

**ల్యాండ్ టైట్లింగ్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేశామని వెల్లడి**

**ప్రజల భూములకు రాజముద్రతో భద్రత కల్పించామన్న ముఖ్యమంత్రి**

**గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శ**



**నగరిజనవరి 24, ఆంధ్ర ప్రగతి**

గత ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని, ఈ కాలంలో రాష్ట్రం అన్ని విధాలుగా అతలాకుతలమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన గత ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నగరిలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు.మిగతా 2లో...

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది



**ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి**

**యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ**

**వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి**

**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక మిగతా 2లో...

## 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె

**వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్**

**ప్రభుత్వ ఆమోదంలో జాప్యమే సమ్మెకు కారణం**

**9 సంఘాల ఐక్యవేదిక యూఎఫ్‌బీఏ సమ్మెకు పిలుపు**




## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

### రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు



హైదరాబాద్,**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందంమిగతా 2లో...

### నగరిలో చంద్రబాబు


## డబ్బా కొట్టుకున్నారు

**ఇక్కడ అభివృద్ధి పనులన్నీ వైసీపీ హయాంలోనే జరిగాయని రోజా వ్యాఖ్య**

**చంద్రబాబు అబద్ధాలు వినలేక ప్రజలు దూరంగా ఉన్నారని ఎద్దేవా**

నగరి**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

నగరి నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే పనితీరు పూర్తిగా శూన్యమని మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు చేశారు. స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నగరిలో పర్యటించిన నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారుమిగతా 2లో...



## చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి

**ఆ దిగా ప్రభుత్వం అడుగులు**

**స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

చిత్తూరు,**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిని ప్రజలు ఆచరించేలా ఉద్యమంగా తీసుకుని వెళుతున్నామని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.మిగతా 2లో...



## నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

### మంటల్లో ఇద్దరు పిల్లలు సహా ఆరుగురు!

**ఫర్నీచర్ షోరూమ్‌లో పెద్దఎత్తున మంటలు**

**రంగంలోకి ఎన్‌డీఆర్ఎఫ్, బాహుబలి క్రెయిన్, రోబో**

**సహాయక చర్యలో జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి, మెడికల్, విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది**

**16 ఫైరింజన్లు, 20 ట్యాంకర్ల వినియోగం**

**భారీ పోలీస్ బందోబస్తు**

**రాత్రి వరకూ అదుపులోకి వచ్చిన మంటలు**

సుల్తాన్‌బజార్**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

హైదరాబాద్ నాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఫర్నీచర్ షోరూమ్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. లోపల ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు చిక్కుకున్నారు. మంటలు వ్యాపించడం.. పొగ కమ్ముకోవడం రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకంగా మారింది.మిగతా 2లో...





## శ్రీశైలం ప్రాజెక్టుకు డ్రిప్ నిధులు

**రూ.700 కోట్లతోప్లంజ్ పూల్ పనులు**

**మరో రూ. 90 కోట్లతో మరమ్మతులు**

అమరావతి**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ప్రధాన జలవనరుగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టునుడ్యాం రిహాబిలిటేషన్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రామ్ (డ్రిప్-2) పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదననుఅమల్లోకి తీసుకు రావాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ)మిగతా 2లో...

## విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి

**ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఆదుకున్న కేంద్రం**

**రోజ్‌గార్ మేళాలో మంత్రి శ్రీనివాస వర్మ**

విశాఖపట్నం**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

విశాఖపట్నం ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కేంద్రం పాలసీకి విరుద్ధంగా రాష్ట్ర ప్రజలు సెంటిమెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ఒడుదుడుకులు లేకుండా నడుస్తోందనే నమ్మకం తమకు ఉందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్లాంట్‌పై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు స్టీల్ ప్లాంట్‌లో ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బందిని తగ్గించామని ఆయన అన్నారు. సాగర్ మాల కన్వెన్షన్స్‌లో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమం జరిగింది.మిగతా 2లో...



# క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?

(మొదటి పేజీ తరువాయి)

"గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. శ్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉందని మాట్లాడుతున్నారు? రాజధానిపైనా విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల



సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనం" అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు భూమి అంటే సెంటిమెంట్ అని, అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే దుర్మార్గపు చట్టంతో, 22ఏ అక్రమాలతో ప్రజల జీవితాలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిందని తెలిపారు. "మేం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించి, మీ భూమికి మేం గ్యారెంటీ అని భరోసా ఇచ్చాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేసి రాయలసీమను రాళ్ల సీమగా మార్చారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే రాష్ట్రంలో తిరిగి అభివృద్ధి, సంక్షేమ పాలన మొదలైందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన వివరించారు.

# విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సీఐఎస్ఎఫ్ ఐజీ శర్వాణన్, సీఐఎస్ఎఫ్ డీఐజీ డా.రాఘవేంద్ర కుమార్, పోర్టు సెక్రెటరీ రమణమూర్తి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ ప్రసంగిస్తూ.. రాబోయే మూడు నెలల్లో కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరగబోతున్నాయని ప్రస్తావించారు. పొత్తులపై అధినాయకత్వానిదే తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 4న ఉక్కుకార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వస్తున్నారని శ్రీనివాస వర్మ తెలిపారు. తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకం తమకుందని శ్రీనివాస వర్మ ధీమా వ్యక్తం చేశారు . మూడు రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం విజయం సాధిస్తుందని కాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో సినీ గ్లామర్ వర్కౌట్ కావడం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలమైన నాయకుడని.. ఏపీలో కలిసి పోటీ చేయడం వలన తమ కూటమి విజయం సాధించిందని తెలిపారు. దేశంలో ప్రధాని మోదీ పాలనపై విశ్వాసం ఉందని.. మోదీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. సినీ గ్లామర్‌కు మించిన స్టార్ ప్రధాని నరేంద్రమోదీ అని అభివర్ణించారు. భారత ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టాక.. ఉద్యోగాల భర్తీకి మిషన్ మోడ్‌లో ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. ఇప్పటివరకు 17 రోజ్‌గార్ మేళాలు నిర్వహించినట్లు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.

## కేవలం సినీ గ్రామర్‌తో విజయం సాధించలేరు

### రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి

సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మరోవైపు, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్‌పై ఉన్న ఆర్థిక భారం తగ్గించేందుకే ఈ బలగాల ఉపసంహరణ జరిగిందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించనున్నారని, అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..

---

# నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

లోపల ఉన్న వారి పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. మంటలను అదుపులోకి తెచ్చేందుకు రెస్క్యూ టీం శనివారం రాత్రి కూడా సహాయక చర్యలు కొనసాగించింది. రాత్రి 10 గంటల వరకు మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ కమ్ముకోవడంతో సిబ్బందికి లోపలికి వెళ్లడం ఇబ్బందిగా మారింది. అబిడ్స్ జీపీఓ నుంచి నాంపల్లి వెళ్లే దారిలో నాలుగు అంతస్తుల్లో సాయి విశ్వాస్ చాంబర్స్, ఫర్నీచర్ క్రిస్టల్, ఫర్నీచర్ క్యాసిల్, శుభ్ ఫర్నీచర్స్ పేర్లతో దుకాణాలున్నాయి. సెల్లార్‌ను గోదాంగా ఉపయోగిస్తున్నారు. గోదాంలో అట్టలు, చెక్కలతో చేసిన ఫర్నీచర్, ఫోమ్, థర్మకోల్, ప్లాస్టిక్‌తోపాటు ఇతర సామగ్రిని నిల్వ చేశారు. అయితే శనివారం మధ్యాహ్నం 12:30గంటల సమయంలో సెల్లార్ నుంచి పొగలు వచ్చాయి. అది ఎవరూ గుర్తించకపోవడంతోపాటు క్షణాల వ్యవధిలో భారీగా మంటలు వ్యాపించాయి.

దట్టమైన పొగ కమ్ముకోవడంతో ఆందోళనకు గురైన స్థానికులు, సమీప దుకాణాదారులు వెంటనే అబిడ్స్ పోలీసులతోపాటు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అప్పటికే గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి నాలుగు అంతస్తుల వరకు మంటలు వ్యాపించడంతో ఆ ప్రాంతం అంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. సెల్లార్ అంతా ఫర్నీచర్ ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు కష్టంగా మారింది. దాంతో బాహుబలి క్రెయిన్, జేసీబీతో ఫర్నీచర్ తొలగించారు. పై అంతస్తు వరకు బాహుబలి క్రెయిన్ సహాయంతో సుత్తెలతో అద్దాలను పగలగొట్టారు. ఇరుకైన గల్లిలో పెద్దఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపిచడంతో ఎన్‌డీఆర్ఎఫ్, సివిల్, ర్యాపిడ్ యాక్షన్ బృందాలను రంగంలోకి దించారు. సెల్లార్‌లో ఓ పక్క నీరు చేరడంతో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది చిన్న బోట్ ద్వారా లోనికి వెళ్లాల్సి వచ్చింది. రోబోను సైతం లోనికి పంపించి కెమెరాల సహాయంతో సెల్లార్‌లోని పరిస్థితిని అంచనా



వేసేందుకు అధికారులు ప్రయత్నించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు 16 ఫైరింజన్లు ఉపయోగించారు. దాదాపు ఐదు వరకు అంబులెన్స్‌లు, వాటర్‌బోర్డు నుంచి 20 నీళ్ల ట్యాంకర్లను అందుబాటులో ఉంచారు.

పిల్లలను సురక్షితంగా కాపాడేందుకు..

దుకాణం యజమాని సంతోష్ కొన్నేండ్లుగా ఫర్నీచర్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అందులో వాచ్‌మెన్‌గా మాల్‌కు చెందిన యాదయ్య, లక్ష్మి దంతులుంటున్నారు. వారికి అఖిల్(7), ప్రణిత(11) సంతానం. అంతా కలిసి సెల్లార్‌లోనే నివాసముంటున్నారు. పిల్లలు స్థానిక స్కూల్‌లో చదువుతున్నారు. నాంపల్లి సుభాన్‌పూర్‌కు చెందిన మహ్మద్ హుస్సేన్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. శాస్త్రీపురానికి చెందిన సయ్యద్ ఆబీద్ కూడా శుభ్ ఫర్నీచర్స్ దుకాణంలో పనిచేస్తున్నాడు. అయితే ఉదయమే యాదయ్య, లక్ష్మి దంపతులు పిల్లలను సెల్లార్‌లో ఆడుకోవాలని చెప్పి బయటకు వెళ్లారు.

మధ్యాహ్నం సెల్లార్ నుంచి దట్టమైన పొగ వస్తుండటాన్ని గమనించిన సయ్యద్ ఆబీద్, మహ్మద్ హుస్సేన్, మేనేజర్ ఇంతియాజ్ పిల్లలను రక్షించేందుకు లోపలికి వెళ్లారు. అప్పటికే మంటలు, పొగ కమ్ముకోవడంతో వారు కూడా అందులో చిక్కుపోయారు. వారితో పాటు స్వీపర్‌గా పనిచేస్తున్న 60 ఏండ్ల వృద్ధురాలు సైతం సెల్లార్‌లో ఉండిపోయినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. బాహుబలి క్రెయిన్, జేసీబీల సహాయంతో భవనంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది. గాలి పీల్చుకోవడం ఇబ్బందిగా మారడంతో లోపల ఉన్న వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

పరిశీలించిన హైదరాబాద్ సిపీ వీసీ సజ్జనార్

ప్రమాద సమయంలో నాలుగు అంతస్తుల భవనంలో మొత్తం ఆరుగురు వ్యక్తులు చిక్కుకున్నట్టు అనుమానిస్తున్నామని హైదరాబాద్ సిపీ వీసీ సజ్జనార్ తెలిపారు. విషయం తెలుసుకున్న సీపీ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో కలిసి ప్రమాద తీవ్రతను పరిశీలించారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో అందులో ఉన్న వారు బయటకు రాలేకపోతున్నారని తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లోనూ విచారిస్తామని తెలిపారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర ప్రజలకు పలు సూచనలు చేశారు. తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా వాహనాలను దారి మళ్లించామన్నారు. మంటలను అదుపు చేయడం చాలా కష్టంగా మారిందని ఫైర్ డీజీ విక్రమ్‌సింగ్ మాన్ తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో స్టాక్‌ను నిల్వ చేశారన్నారు. లోపలికి వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ ఉండటం వల్ల సెల్లార్‌లోకి వెళ్లలేకపోతున్నామన్నారు. సెల్లార్‌లోకి వెళ్లేందుకు మరో రెండు గంటలు పట్టొచ్చని చెప్పారు. ఇప్పటికే సెల్లార్‌లోని ఫర్నీచర్ మొత్తాన్ని రెస్క్యూ టీమ్ ధ్వంసం చేసిందన్నారు. సంఘటన స్థలంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందనా, జాయింట్ సీపీ డేవీస్ జోయేల్, డీసీపీ, హైదరాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్, జీహెచ్ఎంసీ ఏంహెచ్‌వో డాక్టర్ పద్మజాతోపాటు హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి, వైద్య, విద్యుత్‌శాఖ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

# 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె

### వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్

### ప్రభుత్వ ఆమోదంలో జాప్యమే సమ్మెకు కారణం

### 9 సంఘాల ఐక్యవేదిక యూఎఫ్ బీఏ సమ్మెకు పిలుపు

**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**

వారానికి 5 రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రధాన బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. జనవరి 27న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బీయూ) ప్రకటించింది. ఈ సమ్మె కారణంగా ఆ రోజు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఎన్డీటీవీ ప్రాఫిట్ నివేదిక ప్రకారం, జనవరి 26 అర్ధరాత్రి నుంచి 27 అర్ధరాత్రి వరకు ఈ సమ్మె జరగనుంది. తొమ్మిది బ్యాంకు సంఘాల ఉమ్మడి వేదిక అయిన యూఎఫ్ బీయూ, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్-1947 ప్రకారం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), చీఫ్ లేబర్ కమిషనర్, ఆర్థిక సేవల విభాగానికి (డీఎఫ్ఎస్) సమ్మె నోటీసు పంపింది. బ్యాంకులకు అన్ని శనివారాలు సెలవు దినాలుగా ప్రకటించి, 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని యూనియన్లు స్పష్టం చేశాయి.

ఇప్పటికే ఈ ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ) ఆమోదం తెలిపి ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని యూనియన్లు గుర్తుచేశాయి. 2023 డిసెంబర్ 7న ఐబీఏ, యూఎఫ్ బీయూ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు ఈ సిఫార్సు జరిగింది. అయితే, ప్రభుత్వ నియంత్రణ సంస్థల నుంచి తుది ఆమోదం లభించడంలో తొమ్మిది నెలలకు పైగా జాప్యం జరుగుతోందని, ఈ కారణంగానే తాము మళ్లీ ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని యూఎఫ్ బీయూ తెలిపింది. పనిదినాలు తగ్గినా, మొత్తం పనిగంటలు తగ్గకుండా ఉండేందుకు రోజువారీ పనివేళలను 40 నిమిషాలు పెంచేందుకు కూడా యూనియన్లు అంగీకరించడం గమనార్హం.

# భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# నగరిలో చంద్రబాబు డబ్బా కొట్టుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

నగరిలో కల్యాణమండపం, సబ్‌స్టేషన్, పాలిటెక్నిక్ కళాశాల, పార్కు, షాదీ మహల్ వంటి అభివృద్ధి పనులన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని రోజా తెలిపారు. పేదలకు ఇళ్ల మంజూరు సహా అనేక సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వమే అందించిందని చెప్పారు. "నగరిలో సీఎం చంద్రబాబు డబ్బా కొట్టుకోవడం తప్ప నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర, అరాచక ఆంధ్రగా మార్చేశారు" అంటూ రోజా మండిపడ్డారు. చంద్రబాబు నాలుగుసార్లు సీఎం అయినా నగరికి ఏమీ చేయలేదని, గాలి ముద్దుకృష్ణమ నాయుడు చేసిన అభివృద్ధి కూడా శూన్యమేనని విమర్శించారు. వైసీపీ పాలనలో వందల కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. పవర్‌లూమ్ కార్మికులకు జగన్ ఇచ్చిన సహాయాన్ని మించి, ఇంకెవరూ అంత సహాయం అందించలేదని అన్నారు. ఉచిత కరెంట్ ఇస్తామని జీవో ఇచ్చి చంద్రబాబు కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. టెక్స్‌టైల్ పార్క్ విషయంలో కూడా మాట తప్పారని అన్నారు. నగరి ఆసుపత్రి పర్యటనకు సీఎం వెళ్లకపోవడం వెనుక అది జగన్ హయాంలో నిర్మించిందేనన్న భయమే కారణమని రోజా వ్యాఖ్యానించారు. ఏ అభివృద్ధి చేయని ఎమ్మెల్యే భాను ప్రకాశ్‌ను కూడా బాగా పనిచేశారని పొగడడం విడ్డూరమని అన్నారు. చెరుకు రైతులు, మామిడి రైతులను చంద్రబాబు సర్వనాశనం చేశారని ఆరోపిస్తూ... నగరి ప్రజలు సీఎం అబద్ధాలు వినలేకనే దూరంగా ఉన్నారని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

# చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశాం. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తాం. చెత్త నుంచి కరెంట్ తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయి. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నాం. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్‌గా తయారు చేశాం. ఇప్పుడు ఓడిఎప్ ప్లస్ దిశగా వెళ్తున్నామని చంద్రబాబు అన్నారు.

# నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీశైలం ప్రాజెక్టుకు డ్రిప్ నిధులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించినట్టు తెలిసింది. గడిచినకొన్నేళ్ళుగా ఈ ప్రతిపాదన డ్యాం సెఫ్టీ రివ్యూ ప్యానల్ (డీడీఆర్పీ) వద్ద పెండింగ్లో ఉంది. రాష్ట్ర పునర్విభజన అనంతరం 31 ప్రాజెక్టులను డ్రిప్ లో చేర్చాలనిజలవనరుల శాఖ కేంద్రానికి నివేదికలు అందించింది. 2022లో దేశంలోని అనేక ప్రాజెక్టులను డ్రిప్ -1లోచేర్చినా రాష్ట్రంలోని ప్రాజెక్టులకు చోటు దక్కలేదు. డ్రిప్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనులులేవని డీడీఆర్పీ వాటన్నిటినీ తిరస్కరించింది. శ్రీశైలంతో పాటు ధవళేశ్వరంను డ్రిప్ -2 లో చేర్చేవిషయంపై ఇపుడు కేంద్రం నుంచి సానుకూలతవ్యక్తమైనట్టు సమాచారం. ప్లంజ్ పూల్ను పూర్తిగాకాంక్రీట్తో పూడ్చాలని ఎప్పటినుంచో ప్రతిపాదనఉంది. డ్రిప్ నిధులతో ప్లంజ్ పూల్ పనులు చేపట్టేందుకరూ.700 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించినడీపీఆర్ సీడబ్ల్యూసీ పరిశీలనలో ఉంది. అంతేకాకుండా జలాశయం ఇతర మరమ్మతుల కోసంమరో రూ.90 కోట్ల అంచనా వ్యయ ప్రతిపాదనలుకూడా అమలుకు నోచుకోలేదు. శ్రీశైలంను డ్రిప్ -2లోచేర్చటంతో పాటు నిధులను కూడా విడుదలకు కూడాకేంద్రం ఆమోదం తెలపనున్నట్టు తెలిసింది. ప్రాజెక్టుల పటిష్టత, ఆధునికతల కోసం ప్రపంచబ్యాంక్ అందించే నిధులతో దేశవ్యాప్తంగా కేంద్రజలవనరుల మంత్రిత్వశాఖ డ్రిప్ పథకాన్ని అమలుచేస్తోంది. దేశవ్యాప్తంగాఎంపిక చేసిన డ్యాంలనుడ్రిప్-2లో చేర్చటంలోభాగంగా డ్యాం భద్రతా కమిటీ రెండేళ్ల క్రితం ఏపీలోని శ్రీశైలం, ధవళేశ్వరంప్రాజెక్టులను క్షేత్రస్థాయిలోపరిశీలించింది. కమిటీ చైర్మన్ పాండ్యా నేతృత్వంలో డ్యాంలను పరిశీలించిన ఇంజనీరింగ్ నిపుణులు శ్రీశైలం ప్రాజెక్టు ఎదుర్కొంటున్న ప్రధానమైనసమస్య ప్లంజా పూల్ను పరిశీలించారు. ప్రాజెక్టునుడ్రిప్-2లో చేర్చటం దాదాపు ఖరారైనట్టేనని కేంద్రంనుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సంకేతాలు వచ్చినా భద్రతాకమిటీ మాత్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ప్లంజ్ పూల్ను కాంక్రీట్తో కాకుండా ఇతరప్రత్యామ్నాయ సాంకేతిక మార్గాలను అనుసరించటం ద్వారా సమస్య పరిష్క రించవచ్చని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చిన భద్ర తా కమిటీ డ్రిప్ -2కోసం శ్రీశైలం ప్రాజెక్టును సిఫారసు చేయలేదు. దీంతోరూ.700 కోట్లతో చేపట్టే ప్లంజ్ పూల్ పనుల ప్రతిపాదన వెనక్కివెళ్ళింది. ఇపుడు శ్రీశైలంలో ప్లంజ్ పూల్సమస్య మరింత సంక్లిష్టంగా మారుతుం డటంతోడ్రిప్ -2 లో ప్రాజెక్ట్ను చేర్చటం ద్వారా ప్రాజెక్ట్ ఎదుర్కొంటున్న మరమ్మతు సమస్యల న్నిటికీ పరిష్కారంలభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 25 జనవరి 2026

# నంద్యాల లో ట్రాఫిక్ నియంత్రణపై మంత్రి ఫరూక్ ప్రత్యేక దృష్టి.

**రూ. 3 కోట్లతో చామకాల్వ పై బ్రిడ్జి నిర్మాణం. -ఎన్ కే రోడ్డు -ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం.**

**శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి**

**వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు చర్యలు**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:**
నంద్యాల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ట్రాఫిక్ రద్దీని శాశ్వత ప్రాతిపదికన నియంత్రించేందుకు వీలుగా స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చర్యలు చేపట్టారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న లో - లెవెల్ బ్రిడ్జి వద్ద వరదల సమయంలో రాకపోకలు బంద్ కష్టాలు, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎన్జీవో కాలనీకి శ్రీనివాస నగర్ - నూనెపల్లె (ఎన్ కే రోడ్డు ) నుంచి రాకపోకల అనుసంధానం చేస్తే ట్రాఫిక్ నియంత్రణకు మార్గం సుగుమం అవుతుందని మంత్రి ఫరూక్ దూరదృష్టి తో ఆలోచించి సంబంధిత అధికారుల చేత ప్రతిపాదన చేయించి, ఆ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో ప్రతిపాదించిన అంశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీనివాస్ నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారి( ఎన్ కే రోడ్డు )లోని కేసీ కెనాల్ కార్యాలయం ఎదురుగా శ్రీరామ థియేటర్ - అప్సర బార్ భవనం మధ్య ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామ కాల్వ పై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి ( డి ఎల్ ఆర్ బి) నిర్మాణం కోసం రూ.3.075 కోట్లు( మూడు కోట్ల, 7 లక్షల 50 వేలు) మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

**డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో**

నంద్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ వెనుక వైపు చామకాలువపై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి(డి ఎల్ ఆర్ బి ) నిర్మాణంతో ఎన్జీవో కాలనీకి నేరుగా రాకపోకల అనుసంధానం ఏర్పడుతుంది. ప్రస్తుతం శ్రీనివాస్ నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారిలో నుంచి ఎన్జీవో కాలనీకి రెండు మార్గాల ద్వారా రాకపోకలు జరుగుతున్నాయి. ఇందులో ఒకటి టేక్కే ఏటీఎం సెంటర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల మీదుగా దూరదర్శన్ కేంద్రం రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు జరుగుతున్నాయి. రెండవది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ వైపు రాకపోకలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి వెళ్లేందుకు ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. భారీ వర్షాల సమయంలో చామకాల్వకు ఎగువ నుంచి వరద పోటెత్తితే రామకృష్ణ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న లో- లెవెల్ బ్రిడ్జి పైనుంచి నీరు ప్రవహిస్తుంది. ఆ సమయంలో ఎస్బిఐ కాలనీ నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి.వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురురోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ కి వెళ్లే మార్గంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా దృష్టి సారించి డిఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ థియేటర్- అప్సర బార్ మధ్య ప్రస్తుతం ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం పూర్తి అయితే మెయిన్ రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీంతో ఎన్జీవో కాలనీ, పొన్నాపురం కాలనీ మీదుగా విజయ డెయిరీ వరకు వెళ్లేందుకు నేరుగా రాకపోకలకు శాశ్వతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుసంధానం ఏర్పడుతుండడంతో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు అవకాశం ఏర్పడుతుందని అధికార వర్గాల స్పష్టం చేస్తున్నాయి. మరో పక్క భారీ వర్షాల సమయంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న చామకాల్వ లో -లెవెల్ బ్రిడ్జి వద్ద వరద నీరు ప్రభావంతో ఎన్జీవో కాలనీకి రాకపోకలు నిలిచి పోవడం సమస్యకు శాశ్వతంగా చెక్ పడుతుంది. శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో వరదతో రాకపోకలు బంద్ అన్నమాట భవిష్యత్తులో వినపడదు. శ్రీరామ థియేటర్- అప్సర బార్ మధ్య ఉన్న రోడ్డులో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం, అటువైపు నుంచి ప్రస్తుతం ఉన్న మెటల్ రోడ్డును భవిష్యత్తులో బీటీ లేదా సిసి రోడ్డు గా మార్చేందుకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు. దీంతో నంద్యాల పట్టణంలో అత్యంత కీలకమైన ప్రాంతంగా ఉన్న ఎన్జీవో ప్రాంతానికి నేరుగా అనుసంధానం ఏర్పడి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారం అవుతుంది.

**నంద్యాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
**- మంత్రి ఫరూక్**

నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. నంద్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్గత రహదారుల అనుసంధానం పై ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఇందులో భాగంగానే ఎన్జీవో కాలనీకి అనుసంధానం కోసం ప్రస్తుతం ఉన్న రెండు మార్గాల్లో ఉన్న రద్దీని దృష్టిలో పెట్టుకొని, మూడవ మార్గంను అనుసంధానించేందుకు కార్యాచరణ రూపొందించాము. శ్రీరామ థియేటర్ వెనుక చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మిస్తే వరదల సమయంలో రాకపోకల బంద్ సమస్య పరిష్కారం, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ కూడా నియంత్రించబడుతుంది. శ్రీనివాస నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారి నుంచి డిఎల్ ఆర్ బి మీదుగా నేరుగా ఎన్జీవో కాలనీకి వెళ్లి రావచ్చు. చామకాల్వ 2.5 కి. మీ వద్ద డిఎల్ ఆర్ బి నిర్మాణానికి రూ. 3 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించడం జరిగింది. తదుపరి చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేస్తాం. శాశ్వత ప్రాతిపదికన నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.

**నిర్మాణ పనులు ప్రారంభిస్తాం..**
**కేసీ కెనాల్ ఇంజనీర్లు**

చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కేసీ కెనాల్ డీఈ రవికుమార్,ఏఈ అబ్దుల్ మునాఫ్ వెల్లడించారు. ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు మూడు రోజుల వ్యవధిలోనే నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యచరణ అమలు చేయబోతున్నట్లు డిఈ, ఏఈ లు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 24:**
77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఈ నెల 26వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని మండల, డివిజన్ మరియు మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి పండుగ వాతావరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీన నిర్వహించబోమని స్పష్టం చేశారు. కావున అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి అనవసరమైన ప్రయాసలకోర్చి నంద్యాల జిల్లా కేంద్రానికి రావద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మంత్రి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపిన విశ్వనగర్ వాసులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:** నంద్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా విశ్వనగర్ వాసుల దశాబ్దాల కలను సాకారం చేస్తూ, భారీ నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని విశ్వనగర్ నివాసులు ఘనంగా సన్మానించారు. నంద్యాల శ్రీరామ థియేటర్ అప్సర బార్ భవనం మధ్య ఉన్న అప్రోచ్ రోడ్డులో, చామ కాల్వపై 2.5 కి.మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3 కోట్ల 7 లక్షల 50 వేలు మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ, 17వ వార్డు టిడిపి ఇంచార్జి రామమద్దయ్య ఆధ్వర్యంలో విశ్వనగర్ నివాసులు భారీ సంఖ్యలో మంత్రి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో పాటు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని విశ్వనగర్ వాసులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. చామ కాల్వపై వంతెన నిర్మాణంతో విశ్వనగర్ ప్రాంత వాసులకు రవాణా ఇబ్బందులు తొలగనున్నాయిని. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయించినందుకు స్థానికులు మంత్రి ఫరూక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విశ్వనగర్ నివాసులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ రథం ను ప్రారంభించిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 24:**
ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారాలని, ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల మండలం, కానాల గ్రామంలో నేడు 'స్వచ్ఛ రథం' (చెత్త సేకరణ వాహనం) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథిలుగా విచ్చేసి, స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో భాగంగా ఈ స్వచ్ఛ రథాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రతి గ్రామం స్వచ్ఛ గ్రామంగా మారాలని, ప్రజలు తమ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యం, స్వచ్ఛమైన వాతావరణం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పరిశుభ్రత పరిరక్షణలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఇళ్లలో తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా వర్గీకరించి ఇవ్వాలని సూచించారు. అలాగే అట్ట పెట్టెలు, ప్లాస్టిక్ సీసాలు, ఇనుము తదితర పనికిరాని వస్తువులను స్వచ్ఛ రథం వచ్చినప్పుడు అప్పగిస్తే, వాటికి తూకం వేసి తగిన మేర నగదు లేదా గృహ వినియోగానికి ఉపయోగపడే వస్తువులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచడం, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ స్వచ్ఛ రథాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రజలందరి సామూహిక బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో చెత్త నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేసి, స్వచ్ఛతను నిరంతరం కొనసాగించేందుకు స్వచ్ఛ రథాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సక్రమంగా సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, పిట్టల అనీఫ్ , లాయర్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల అధికారులు పాల్గొన్నారు.

## ముచ్చుమర్రి / మల్యాల నుండి కేసీ కెనాల్‌కు నీటి విడుదల.

**మొదటి 20 రోజులు నిరంతరాయంగా నీరు.**

**చివరి ఆయకట్టువరకు నీటి సరఫరా.**

**నీటిని పొదుపుగా వినియోగించాలి రైతులకు కలెక్టర్ విజ్ఞప్తి.**


**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 24:**
కేసీ కెనాల్ పరిధిలో రబీ పంట వేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రాష్ట్ర ప్రభుత్వం సదుద్దేశంతో మొదటి 20 రోజులపాటు చివరి ఆయకట్టువరకు నిరంతరాయంగా నీటిని విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ముచ్చుమర్రి / మల్యాల పంప్ హౌస్ ద్వారా నీటి పంపిణీ అంశంపై నందికొట్కూరు , పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వలు తగ్గిన నేపథ్యంలో, అక్కడ ఉన్న 33 గేట్లకు మరమ్మత్తులు చేపట్టి భవిష్యత్ తరాలకు ఇబ్బందులు లేకుండా ఇతర రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కేసీ కెనాల్‌లో 0 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్ల వరకు నీటి ప్రవాహం తగ్గడంతో, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల్లో సుమారు 50 వేల ఎకరాల్లో సాగు చేసిన పంటలు ప్రభావితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రధానంగా జొన్న, మొక్కజొన్న, కంది, మినుము వంటి ఆరుతడి పంటలు, కొంత మేర వరి పంట సాగు చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కేసీ కెనాల్‌లో నీరు లేకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఇతర ప్రాంతాల్లో నీటిని పొదుపుగా వినియోగించి, అవసరమైన మేరకు నీటిని నిల్వ చేస్తూ రైతులకు విడుదల చేస్తోందన్నారు. ఈ విషయాన్ని నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం శాసనసభ్యులు... ఇన్‌చార్జ్ మంత్రి, జలవనరుల మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు.
దీనిపై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి మల్యాలముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు అనుమతి ఇచ్చారని, దీని ద్వారా ఒక్క ఎకరా కూడా పంట నష్టం జరగకుండా రైతులకు నీటిని అందిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతులు నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలువ చివర ప్రాంతమైన గడివేముల మండల రైతులకు కూడా సమానంగా నీరు అందాలంటే, పై ఆయకట్టు రైతులు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలని సూచించారు. నీటి వృథా జరిగితే చివరి ఆయకట్టు రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. నీటి నియంత్రణ కోసం రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖలతో పాటు ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ క్రమబద్ధమైన వ్యవస్థను అమలు చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు నీటిని అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున ముఖ్యమంత్రి, జలవనరుల మంత్రి, ఇన్‌చార్జ్ మంత్రి గార్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో వైభవంగా షష్టి వేడుకలు..!

-కమనీయంగా "సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం". -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.







**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు పాణ్యం జనవరి 24:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు మాఘ శుద్ధ షష్టి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మాఘ మాసము శుద్ధ షష్టి రోజున శ్రీ స్వామి వారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి, క్రిష్ణయ్య స్వామి, రోహిత్ శర్మ, సుబ్బయ్య స్వామి వారు ఉదయం స్వామివారికి 108 లీటర్ల పాలాభిషేకము, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణమండపం నందు శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వేద మంత్రములతో విశేషాలంకరణలతో భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగ కమనీయ కళ్యాణోత్సవం నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ లడ్డు ప్రసాదము, శేష వస్త్రములు, అన్న ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ఏఎస్ఐ రఫీ, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## అల్ మెవా ఏపీ డైరీ 2026 ను ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:**
ఆంధ్రప్రదేశ్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (అల్ మెవా ఏపీ) నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన అల్ మెవా ఏపీ డైరీ2026 ను రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు జనాబ్ ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నేడు నంద్యాలలోని వారి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు మైనారిటీ ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా రూపొందించిన ఈ డైరీ అభినందనీయమని పేర్కొన్నారు. అల్ మెవా ఏపీ సంఘం ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్యుల వారికి రాష్ట్ర ఆల్మెవా రాష్ట్ర శాఖ తరపున రెండు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ఇందులో మొన్న సిరివెళ్ల మెట్ట దగ్గర జరిగిన బస్సు అగ్ని ప్రమాదానికి సంబంధించి 36 మంది ప్రయాణికులను తమ సమయ స్ఫూర్తితో కాపాడిన షేక్ మెహరాజ్ మరియు షేక్ సమీర్ లకు గణతంత్ర దినోత్సవం లో బ్రేవరీ అవార్డు ఇవ్వాలన అదేవిధంగా సిరివెళ్ల నిర్మితమైతున్న సపరేట్ ఉర్దూ హై స్కూల్ కు సంబంధించి ప్రహరీ గోడకు సంబంధించి పూర్తి చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్ మెవా ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ భాష, ఉర్దూ డిఐ షేక్ అసముద్దీన్ సర్ ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ మొహమ్మద్ గౌస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ నబీ రసూల్, మోమిన్ సైదుల్లా ,మిర్జా మాలిక్ బిగ్ జిల్లా కార్యవర్గ సభ్యులు, డీఎస్ నూరుల్లా ప్రజలే రబ్బాని , సయ్యద్ అబ్దుల్ ముని ఎస్ఎండి నమాన్ భాష ,ఎం కరిముల్లా, షేక్షావలి, అబ్దుల్ షరీఫ్ , సిరివెళ్ల అబిద్,బి కరీముల్లా, సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఖలీల్ మరియు ప్రముఖులు పాల్గొని డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐఎంఏ మహిళా వైద్యుల ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం.

నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు క్రీడా పరికరాల పంపిణీ. -నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో.

బాలికల ఆరోగ్య పరిరక్షణలో ఐఎంఏ మహిళా వైద్య విభాగం కృషిని కొనసాగిస్తుంది. నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి.



నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు క్రీడా పరికరాలు అందజేస్తున్న నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:**
శనివారం జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల ప్రత్యేక పాఠశాలలో ఉన్న బాలికలకు పదివేల రూపాయల క్రీడా పరికరాలు మహిళా వైద్యులు అందజేశారు. నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నవజీవన్ పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ మర్రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ బాలికల ఆరోగ్య, సామాజిక సంరక్షణ కోసం నంద్యాల ఐ ఎం ఏ మహిళా వైద్య విభాగం ద్వారా వివిధ పాఠశాలలలో బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ లపై, ఋతు స్రావ శుభ్రత,యుక్త వయసులో వచ్చే మార్పులపై వచ్చే మార్పులు, సామాజిక మాధ్యమాల వలన కలిగే ప్రయోజనాలు,దుష్పరిణామాలు, పౌష్టికాహారం గురించి వివరించడానికి సదస్సులను తరచూ నిర్వహిస్తున్నామని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాలికలను చదువు లో, క్రీడలలో,సాంస్కృతిక కళలలో ప్రోత్సహించడం చాలా అవసరం అన్నారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలకు సహకారం కొనసాగిస్తామన్నారు. ఫాదర్ మర్రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ వైద్యులు నవజీవన్ పాఠశాలకు, గోపవరం మానసిక పాఠశాలకు ప్రతి ఏటా వివిధ రూపాలలో సహకరిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బధిర బాలికలు తమకు వినిపించక పోయినప్పటికీ పాట లో వస్తున్న సంగీతానికి అనుగుణంగా, వారి నాట్య గురువు చూపించే సంకేత భాష సహకారంతో లయబద్ధంగా చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆశ్చర్యపరిచాయి.

ఈ కార్యక్రమంలో నవజీవన్ పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ,నంద్యాల మహిళా వైద్య విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ నర్మద,డాక్టర్ కల్పన, నవజీవన్ ప్రత్యేక పాఠశాల కరస్పాండెంట్ జాన్ మేరీ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, భాస్కర్, పాఠశాల బాల బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాదిగా నిలుస్తాయని, స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, నిత్య జీవన విధానంగా మారాలని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి గ్రామ స్థాయి వరకు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది, అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

## యువ ఓటర్ల నమోదుకు పటిష్ట చర్యలు.

జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి, 24:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యువ ఓటర్ల నమోదు ప్రక్రియకు ప్రతిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టరేట్ ఎఓ సుభాకర్, బిఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, బిజెపి పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్, సిపిఐ పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎ. నరేంద్ర కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాంరెడ్డి, జనసేన పార్టీ ప్రతినిధి రవికుమార్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయం చేసుకుంటూ యువ ఓటర్ల ప్రత్యేక నమోదుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అంతేకాకుండా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ వివరించారు. అదే విధంగా స్పష్టమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు. ఫార్మ్ 6, 7, 8 లను పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ తెలిపారు.

## మినీ గోకుల షెడ్లను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:** పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల మండలంలో కానాల (2మినీ గోకుల షెడ్లు) , హై స్కూల్ కొట్టాలలో (1 మినీ గోకుల షెడ్) నూతనంగా నిర్మించిన 'మినీ గోకుల షెడ్లను' మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పశువుల సంరక్షణకు, పాల ఉత్పత్తిని పెంచడానికి ఈ మినీ గోకుల షెడ్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శ ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, పిట్టల హనీఫ్, లాయర్ బాబు, హై స్కూల్ కొట్టాల రవి , స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు మండల అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల స్థలాన్ని కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటాం.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 24:**
నంద్యాల మండలం కానాల గ్రామంలోని చారిత్రక నేపథ్యం గల 'శ్రీ పోశం పాపిరెడ్డి పూదోట సంస్కృతోన్నత పాఠశాల'ను రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం స్వయంగా సందర్శించారు. గతంలో దాతలు గ్రామంలో విద్యాభివృద్ధి కోసం సుమారు 12 ఎకరాలకు పైగా భూమిని విరాళంగా ఇవ్వగా, ప్రభుత్వ అనుమతులతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పాఠశాలను నిర్మించడం జరిగిందన్నారు. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల సంఖ్య తగ్గడంతో ఈ పాఠశాల మూతపడిందని. ఇదే అదనుగా భావించిన కొందరు కబ్జాదారులు ఈ విలువైన పాఠశాల స్థలాన్ని ఆక్రమించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. దాతల ఆశయం నెరవేరేలా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ఈ స్థలంలో తిరిగి పాఠశాలను గానీ లేదా ప్రభుత్వ కళాశాలను గానీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గ్రామస్తుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ , పాఠశాల ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. దాతలు ఇచ్చిన విద్యా సంస్థల ఆస్తులను ఎవరైనా ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ స్థలాన్ని ప్రభుత్వ అవసరాలకు మరియు విద్యా ప్రయోజనాలకు ఎలా వినియోగించుకోవచ్చో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ 1958లోనే ఈ ప్రాంత విద్యార్థుల కోసం దాతలు 12 ఎకరాలకు పైగా భూమిని ఇచ్చి పాఠశాలను నిర్మించడం గొప్ప విషయం అని. ప్రస్తుతం విద్యార్థులు లేక స్కూల్ మూతపడిన మాట వాస్తవమే, కానీ ఆ స్థలం మాత్రం విద్యా ప్రయోజనాలకే ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ భూమిని ఆక్రమించి, అమ్ముకోవాలని చూస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న ఈ భూమిని ఒక్క గజం కూడా ఇతరుల పాలు కానీవ్వమన్నారు . దాతల ఆశయానికి విరుద్ధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. గ్రామస్తులు కోరినట్లుగా, ఈ విశాలమైన ప్రాంగణంలో తిరిగి పాఠశాలను పునఃప్రారంభించడం లేదా ప్రభుత్వ కాలేజీని ఏర్పాటు చేసే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తో మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ తో చర్చిస్తాం అని దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించాను. డిఇఓ మరియు ఎంపీడీవోలు వెంటనే ఈ భూమి సరిహద్దులను పరిశీలించి, పాఠశాల ఆస్తుల రక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) జనార్దన్ రెడ్డి, ఎంపీడీవో సుగుణ శ్రీ, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణలో అవగాహన కార్యక్రమాలు.

## రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 24:**నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్న కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ. ప్రవీణ్ ఆదేశాలమేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సూచనలతో ప్రతి శనివారం "రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు" నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంలో నంద్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పట్టణ/గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన ప్రాంతాలలో, కూడళ్లలో ప్రజలతో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు.వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని మరియు పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదు.

మోటార్ సైకిల్లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం జరిగింది.

రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి.

## సంక్షేమ హాస్టళ్లలకు సొంత భవనను ఏర్పాటు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:**
సంక్షేమ హాస్టళ్లలో స్కాలర్షిప్లు పెంచాలి మౌలిక సదుపాయాలను వెంటనే మెరుగుపరచాలని బహుజన స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పాలుట్ల రమణ మరియు రాష్ట్ర అధ్యక్షులు పిచ్చికె కృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు పెండింగులో వున్న 6500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నా, కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అన్నారు. విద్య హక్కును కాలరాస్తూ, పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కాలేజీల యాజమాన్యం తో ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. మరియు సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అందుతున్న మెస్ కాస్మోటిక్ చార్జీలు ప్రస్తుత పరిస్థితులకు పూర్తిగా సరిపోవడం లేదని, వాటిని వెంటనే పెంచలని, అదేవిధంగా హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. నేడు హాస్టళ్లలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతోవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో చదువు సాగించడం కష్టమవుతుందని తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న మొత్తం ఫీజు రియాంబర్స్‌మెంట్ ను విడుదల చేయాలని అదేవిధంగా హాస్టల్‌మెస్ ఛార్జీలు పెంచాలనిహాస్టల్ లకు సొంతభవనాల నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు వరుణ్, అనిల్, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసి కెనాల్ రైతులతో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 24:**రబీ పంటకు సాగు నీరు విడుదల చేసి కాపాడాలని కేసి కెనాల్ రైతులు శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరినీ, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కలిచారు. బైరెడ్డి ఇంటి వద్ద కేసి కెనాల్ ఆయకట్టు రైతులు సాగునీరు విడుదల చేయించాలని నినాదాలు చేశారు. రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కూడా గొంతుకలిపి నినాదాలు చేశారు. కేసీ కెనాల్ ఆయకట్టు రైతు ల విన్నపాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికీ తీసుకెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం, మల్యాల పంపు హౌస్ ద్వారా 1600 క్యూసెక్కుల నీరు కేసీ కెనాల్ కు ఇరిగేషన్ అధికారులు శనివారం విడుదల చేశారు. దీంతో కేసీ కెనాల్ రైతులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరమ్మ, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కేసీ కెనాల్ కు నీరు విడుదల చేయించిన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కీ, బైరెడ్డి రాజశేఖరరెడ్డి లకు రైతులు ధన్యవాదములు తెలిపారు.

# అధిక వడ్డీలపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆడిట్ జరిపించాలి.

## సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:**
నంద్యాల పట్టణంలోని బజాజ్ ఫైనాన్స్ లో అధిక వడ్డీల పేరుతో ప్రజలను పీల్చి పిప్పి చేసి వేధింపులకు గురి చేస్తూ లక్షల రూపాయలు అధిక వడ్డీలుగా వసూలు చేస్తున్నారని వీటి పై న్యాయవిచారణ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆడిట్ చేయించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బజాజ్ ఫైనాన్స్ కార్యాలయం దగ్గర సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి వెంకట లింగం పట్టణ కమిటీ సభ్యులు జైలాల్ ఆటో యూనియన్ నాయకులు చైన్ సింగ్, చంటి, నాయక్,రమేష్ బాబు, సాలెయ్య, శ్రీనివాసులు వీరితోపాటు మరో 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ బజాజ్ ఫైనాన్స్ లో అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫోన్ కాల్స్ మరియు ఇంటికి వెళ్లి వారిని వేధింపులకు గురి చేస్తున్నారని అలా చేయడం సరింది కాదని అడిగేందుకు వెళ్లిన సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పై అక్కడ పనిచేస్తున్న సిబ్బంది దాదాపు పదిమంది దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడి గొంతు నులిమెందుకు రావడం దుర్మార్గమైన చర్య అని ఇలాంటి రౌడీలను ప్రోత్సహిస్తూ లక్షలు అర్జిస్తున్న బజాజ్ ఫైనాన్స్ పైన ఆర్బిఐ రూల్స్ ప్రకారం వడ్డీలు వసూలు చేయకుండా అధికంగా వసూలు చేస్తున్నారని కావున జిల్లా కలెక్టర్ గారు, జిల్లా ఎస్పీ గారు బజాజ్ ఫైనాన్స్ సంస్థ పైన ఆడిట్ చేయించాలని ఇప్పటికే ఎంతోమంది బాధితులు వీరు వేధింపులకు చనిపోవడం జరిగిందని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని దాడికి పాల్పడడమే కాకుండా మళ్లీ కేసులు పెట్టడం ఎవరికి చెప్పుకున్నా భయపడేది లేదు మేము అధిక వడ్డీలు వసూలు చేస్తాం మా ఇష్టం మా సంస్థకు లాభాలు రావడం కోసమే పనిచేస్తామని ఎవరైనా మా గురించి మాట్లాడితే ఎంతకైనా తెగిస్తామని అవసరమైతే దేనికైనా వెనకాడబోమని దురుసుగా ప్రవర్తించడం జరుగుతుందని సాధారణ ప్రజలు ఎవరికి చెప్పుకోలేక ఎవరికి చెప్పాలో తెలియక వీరి బెదిరింపులకు భయపడి అధిక వడ్డీలు కడుతున్నారని అన్నారు ఇప్పటికైనా వీరి ఆగడాలను అరికట్టకుంటే అధిక వడ్డీలు కట్టలేక ఎంతో మంది ప్రజలు తీవ్రంగా నష్టపోతారని మనస్థాపానికి గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు అందరూ బజాజ్ ఫైనాన్స్ సంస్థ పైన అదేవిధంగా ఇతర ఫైనాన్స్ సంస్థల పైన ఆర్బిఐ రూల్స్ ప్రకారం కాకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపైన విచారణ చేపట్టెందుకు స్పందించాలని అన్నారు. వీరి ఆగడాల పైన రాబోయే కాలంలో సిపిఎం పార్టీగా అన్ని పార్టీలను, ప్రజా సంఘాలను, ప్రజలను ఐక్యం చేసి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.

# వక్ఫ్ భూములను తీసుకోవడం అన్యాయం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:** మంగళగిరి మండలం చిన్నకాకాని గ్రామంలో అంజుమన్ ఇస్లామియా సంస్థకు చెందిన 72 కరాల వక్ఫ్ భూములను వక్ఫ్ బోర్డ్ చట్టాలను వ్యతిరేకిస్తూ కూటమి ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కొరకు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వైఎస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నేతలు డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల పక్షాన అందరికి మంచి చేయాలే కాని కేవలం రాజకీయంగా తమ అనుయాయులకు మాత్రమే మంచి చేసే కార్యక్రమాలను చేపట్టడం దారుణం అని మైనార్టీ నేతలు విమర్శించారు. వక్స్ బోర్డుకు చెందిన ఆస్తులను అన్యాక్రాంతం చేస్తుంటే కూటమి ప్రభుత్వంలో ఉన్న మైనార్టీ నేతలు పట్టించుకోకపోవడం బాధ్యత లేకుండా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. అంజుమన్ సంస్థ వక్స్ ఆస్తులను ఇండస్ట్రియల్ పార్కు కేటాయించడం అన్యాయమని పేర్కొంటూ నేడు స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆదేశాలతో మీడియా సమావేశం నిర్వహించి వక్స్ భూముల కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీఓను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ ముస్లిం మైనార్టీ నేతలు మాట్లాడుతూ....వక్స్ భూములంటే ముస్లింలవని, అల్లాకు చెందిన ఆస్తులని, అటువంటి ఆస్తులను ఎవ్వరికి ఇవ్వరాదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉన్న మై నార్టీ నాయకులు ఆలోచించాలని, ఇప్పటి వరకు ఈ చర్యలపై ఎవ్వరూ నోరు మెదపలేదని అన్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ కూడా వక్స్ స్థలాలను కాపాడే ప్రయత్నం చేయలేదని, ఈ విషయాన్ని సీఎంతో చర్చిచలేదని విమర్శించారు. అల్లా ప్రాపర్టీ అన్యాక్రాంత కావడాన్ని వ్యతిరేకించాలని, కూటమి ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషనన్ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలు అంతా ఏకతాటి పై వచ్చి ఉద్యమం చేపడతామని, ముస్లింల భలం ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. సమావే శంలో వైఎస్ఆర్సిపి జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసిపి నంద్యాల జిల్లా సెక్రటరీ దేవనగర్ బాషా, కోఆప్షన్ సభ్యులు సలామ్ ముల్ల, , గన్నీ కరీం, షాఫీ మౌలానా, మాజీ కౌన్సిలర్ గౌస్,సోహెల్ రానా, మహబూబ్ బాషా,జుబెర్,గులాబ్ మహమ్మద్, కత్తి, దాదా తదితరులు పాల్గొన్నారు.

# రజకుడిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## దోషులను కఠినంగా శిక్షించాలి.



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జనవరి 24:**
అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో రజకుడిపై జరిగిన దాడిని రజక జాతి మీద జరిగిన దాడిగా భావిస్తూ తీవ్రంగా ఖండించారు.

పామూరు మండలం బోట్లగూడూరు గ్రామంలో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన రాష్ట్రంలోని రజక సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. రోడ్డుపై నిలబడి ఉన్న వ్యక్తికి ఆటో తగిలిందన్న చిన్న కారణంతో గుంటుపల్లి కి చెందిన ఆటో డ్రైవర్ చీమలదిన్నె మహర్షిని, కొందరు బోట్లగూడూరు గ్రామానికి చెందిన వ్యక్తులు స్తంభానికి కట్టేసి పశువును కొట్టినట్లుగా విచక్షణారహితంగా దాడి చేయడం అత్యంత దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపి, ఇలాంటి కిరాతక చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వం మరియు అధికారులను గట్టిగా కోరుతున్నామని తెలిపారు. చట్టవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా పరిగణించి బాధితుడికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సంఘటనకు సంబంధించి అఖిలభారతం రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు నాయకులు ప్రకాశం జిల్లా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గారిని కలిసి ఘటన వివరాలను తెలియజేసి, మద్దతు కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం రజక నాయకులు శనివారం పామూరు మండలం బోట్లగూడూరు గ్రామానికి వెళ్లి బాధితుడు చీమలదిన్నె మహర్షిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అండగా నిలుస్తామని అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంజీరా సీడ్స్ అధినేత, బోర్డు మెంబర్ మదిలేటి, నాగేష్, సుమంత్, సునీల్, నాగరాజు, తిరుపాలు, గోస్పాడు మండల ఉపాధ్యక్షుడు మదిలేటి మరియు పామూరు మండలం అఖిల భారత రజక సంఘ వాసులు కోమటిగుంట్ల శివ ,చిమలదిన్నె రమణయ్య,భీమవరపు మనోహర్ మరియు రజక యువకులు ఇతర రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చదువు అనేది మనిషి తలరాతను మార్చి ఒక ఆయుధం.

## ..ఆచారాలు ,వ్యవహారాలు తెలుసుకోకపోతే ఎంత చదివిన వ్యర్థమే. -...బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:**
సమాజంలో చదువు అనేది ఒక ఆయుధమని,ఆచారాలు వ్యవహారాలు తెలుసుకోకపోతే ఎంత చదువు చదివినా వ్యర్థమే అని నంద్యాల జిల్లా న్యాయమూర్తి డి. అమ్మన్ రాజా అన్నారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల లో శనివారం జాతీయ బాలిక దినోత్సవం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్ డి. అమ్మన్ రాజా ( జిల్లా న్యాయమూర్తి నంద్యాల) కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ఏ .ఎస్ .ప్రగతి హాజరయ్యారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి అతిథులను వేదికపైకి ఆహ్వానించడంతో మొదలైంది. వేదిక పైకి ముఖ్య అతిథులు అయినా .డి.అమ్మన్ రాజా , కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి తరువాత ఏ. ఎస్ . ప్రగతి మేడం రత్నారెడ్డి మేడం అలాగే శ్రావణి కుమారి మేడం వేదికపైన ఆసీనులయ్యారు. ప్రార్థన గేయ ఆలాపనతో ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించారు తరువాత విద్యార్థినీ విద్యార్థుల యొక్క ఉపన్యాసాలు అందజేశారు. రత్నారెడ్డి మేడం మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవం అనే ఈ కార్యక్రమాన్ని మనము జనవరి 24వ తేదీన ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నాము. ఈ రోజున మనము బాల్య వివాహాల గురించి చర్చిస్తాను అలాగే బాలికల ఉన్నత చదువుపై వారి భవిష్యత్తు గురించి వారు ఎలా బాధ్యత వహించాలి అనేది తెలియజేస్తాము అని తెలియజేశారు. 4 దశాబ్దాలుగా మనము మార్పులు అనేది చూస్తున్నాము దీనికి ముఖ్య కారణం స్త్రీ అని రంగాలలో అవగాహన కలిగి ఉండటమే దీనికి ముఖ్య కారణం అని తెలియజేశారు. ఇక్కడైతే ఆడపిల్లలకి స్వేచ్ఛ ఉంటుందో అక్కడ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. మీరు ఎవరిమీద ఆధారపడకుండా మిమ్మల్ని మీరు కాపాడుకునేటట్టు బాధ్యత వహించుకోవాలని అందరికీ తెలియజేశారు.
డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ఏ.ఎస్ .ప్రగతి మేడం మాట్లాడుతూ బాలికలు అనేవారు భవిష్యత్తు వారి దేశాన్ని నిర్మిస్తారు. అమ్మాయిలు ఎప్పుడు ఏదోక మార్పు తీసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉండాలి. పూర్వకాలంలో అమ్మాయిలు ఏ పని చేయకూడదు అని అంటూ ఉండేవారు. ఇప్పుడు మారిన పరిస్థితి కారణాల వలన మార్పుల వలన అమ్మాయిలు బయటికి వచ్చి బయటికి ప్రపంచాన్ని చూస్తూ తెలియని ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటూ అన్ని రంగాలలో ముందుకు పోతున్నారు బాగా చదువుకుంటున్నారు . ఏదైనా సాధించాలి లేదా మరణించాలి అనే ఉద్దేశంతో ఉండకూడదు మనం నీరు లాగా ఉండాలి ఎన్ని మలుపులు గున్న దాని వెంటనే వెళ్తూ మన గమ్యాన్ని మనం చేరుకోవాలి అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. బాల్య వివాహాలు చేయటం అనేది నేరం మీ చుట్టుపక్కల ఎక్కడైనా బలేవాహాలు జరుగుచున్న తెలియని వారికి వాటి గురించి అవగాహన కల్పించి వేరే వారికి తెలియజెప్పాలి అని విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారు. మంచి అమ్మాయిలు అందరు భవిష్యత్తును ధైర్యంగా మార్చలేరు, అమ్మాయిలు భవిష్యత్తును తయారు చేస్తారు అని తెలియజేశారు.
ప్రొఫెసర్ జి .రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల మీద డి. అమ్మన్ రాజా గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలియజేశారు. బాల్య వివాహాలు ఎలా మొదలయ్యాయి అనే అంశాన్ని మనమందరం గమనించాలి భారతదేశంలో ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది అంటే అమ్మాయి మీద నమ్మకం లేకపోవడం వల్ల పరువు నష్టం జరగకూడదు అనే ఉద్దేశంతో చిన్న వయసులోనే పెళ్లి చేసేవారు మరియు పెత్తందారీతనం వలన కూడా అమ్మాయిలకు చిన్న వయసులోనే పెళ్లి చేసేవారు. చిన్న వయసులోనే పెళ్లి చేసుకున్న ఆ పిల్లలు మరో కొత్త తరానికి జన్మనిస్తే ఆ పుట్టిన ఆశీస్సులు అంగవైకల్యంతో పుడతారు అని తెలియజేశారు. పిల్లల్ని ఏ విధంగా పెంచాలి అనేది వారికి తెలియదు అని చెప్పారు. ఈ అంశం ఆలోచించి మంచి చట్టాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నామని విద్యార్థులకు తెలియజేశారు. మీరందరూ కూడా బాగా చదువుకుని సమాజానికి సహాయం చేయాలి అని చెప్పారు.
ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి డి. అమ్మను రాజా మాట్లాడుతూ చదువు అనేది ఒక ఆయుధం. మన ఆచారాలు వ్యవహారాలు ఇవి ఏమి మనం తెలుసుకోకపోతే మనం ఎంత చదివిన వ్యర్థమే అన్నారు. ఐ వితౌట్ విజన్ , ఎడ్యుకేషన్ అండ్ డిస్పేన్, మనకు ప్రత్యక్షంగా ఉన్న వారిని చూసి మనం వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో వాళ్లలాగా ఉన్నత స్థానంలోకి వెళ్లాలని కోరుకోవాలి. ఆయన ప్రగతి మేడంని అభినందించారు అలాగే తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు వాళ్ళు చేస్తున్న ప్రయత్నాలను. బాల్య వివాహాలు అన్నిటిని తగ్గిపోయాయి కానీ వాటి గురించి మనం అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు. చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం అనేది నేరము . ఆపరేషన్ సింధూర్ యావత్ ప్రపంచం మన వైపు చూసింది కారణం దానికి బాధ్యత వహించింది స్త్రీలు. 25% మన బాధ్యతను తల్లిదండ్రులు మరియు 25% ఉపాధ్యాయులు మరియు 25% స్నేహితులు మరియు 25% మన వ్యక్తిగత అంశాల పైన మన బాధ్యతను ఆధారపడి ఉంటాయని తెలియజేశారు. ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక విధులను తెలుసుకోవడం మన బాధ్యత మన మన హక్కుల గురించి తెలుసుకుంటున్నాము కానీ మనం చేయవలసిన పనులను గూర్చి మనం ఆలోచించటం లేదు అని తెలియజేశారు. విద్యార్థుల ముందర ప్రయోగం చేసి చూపించారు ఒక గ్లాసులో నీటిని తీసుకొని, రెండు నారింజ పళ్ళను తీసుకుని ఒక నారింజ పై తొక్క తీసివేసి ఆ పనులు నీటిలో వేస్తే అది మునిగిపోయింది, ఇంకొక నారింజను తీసుకొని నీటిలో వేశారు ఆ నారింజ పైన తేలుతూ ఉంది ఇది మీ తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల లాంటిది మీరు వారు చెప్పినట్టు నడుచుకుంటే మీ జీవితంలో మీరు అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారని విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారూ.
చివరగా ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి ముఖ్య అతిథులైన . డి. అమ్మన్ రాజా గారిని కళాశాల చైర్మన్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో గౌరవపూర్వకంగా సన్మానించారు. అలాగే చివరగా జాతీయగీయ ఆలాపనతో ఈ కార్యక్రమాన్ని ముగించారు.

# 28 నుంచి నంద్యాల జిల్లాలో బీజేపీ కీలక సమావేశాలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:**
బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇంచార్జి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి రాయలసీమ పర్యటనలో భాగంగా ఈనెల 28 నుంచి 30 వరకు నంద్యాల జిల్లాలో అసెంబ్లీ స్థాయి సమావేశాల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాల షెడ్యూల్ ఇలా ఉంది.
ఈనెల 28వ తేదీన ఉదయం 10 గంటలకు ఆళ్లగడ్డ అసెంబ్లీ సమావేశం, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు నంద్యాల అసెంబ్లీ సమావేశం జరుగుతాయి. 29వ తేదీన ఉదయం 10.30 గంటలకు బనగానపల్లె అసెంబ్లీ, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు డోన్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. 30వ తేదీన ఉదయం 10.30 గంటలకు నందికొట్కూరు అసెంబ్లీ సమావేశం, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు శ్రీశైలం అసెంబ్లీ సమావేశం ఆత్మకూరు పట్టణంలో జరుగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు ఆయా అసెంబ్లీ పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు వంద శాతం హాజరు కావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపునిచ్చారు. అలాగే క్రియాశీలక సభ్యులు, సీనియర్ నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. సమావేశాలకు హాజరయ్యే ప్రతీ ఒక్కరూ పార్టీ కండువా ధరించి రావాలని, మండల అధ్యక్షులు తమ మండల కమిటీ సభ్యులతో వెంటనే సంప్రదించి సమావేశాల వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రకటనపై బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె చంద్రశేఖర్, ఏ శివకృష్ణ యాదవ్, ఒంటెద్దు బండి కిరణ్ లు సంయుక్తంగా తెలిపారు.

# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన ఎరుపు వర్ణము ఆక్టివిటీ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 24:**



నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాల యందు 24 వ తేదీ అనగా శనివారము ఎరుపువర్ణం ఆక్టివిటీని పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆసక్తికరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు ఎరుపువర్ణం దుస్తులు ధరించి,ఎరుపువర్ణపు వస్తువులు మరియు ఆహార పదార్థాలతో ఎంతో ఉత్సాహంగా ఎరుపు వర్ణ ఆక్టివిటీని జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ.. ఎరుపు వర్ణం చారిత్రాత్మకంగా ధైర్యం, త్యాగం, ప్రమాదం లతో ముడిపడి ఉంటుంది. ఆనందాన్ని మరియు అదృష్టాన్ని సూచిస్తుంది ఆధునిక సర్వేల ప్రకారం ఈ ఎరుపువర్ణము వేడిని, కార్యాచరణను, అభిరుచిని, కోపం మరియు ప్రేమతో సంబంధం ఉన్నాయి అని తెలుస్తుంది ఇంత విశిష్టత కలిగిన ఎరుపువర్ణం రోజును జరుపుకోవడం ఎంతో ఆనందకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మేడం విద్యార్థినీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 24:**
మహానంది పుణ్యక్షేత్రంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి కే.శ్రీనివాసరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. శనివారం వీరికి ఈవో శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని, అభిషేకం ,కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆచార వ్యవహారాలను పరిరక్షించుకోవాలి.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.






**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జనవరి 24:** భారతీయ ఆచార వ్యవహారాలు ఎంతో గొప్పవని, మన సంస్కృతి సంప్రదాయాల వల్లనే ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుందని, వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత భారతీయులమైన మన అందరిపై ఉన్నదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు మంగళవారం ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగించారు. మూడు రోజులపాటు తెలుగు పండితులు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిరాజ, డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణం, మహాభారతం, వేంకటేశ్వర మహత్యం భక్తులను మంత్రముగ్దులను చేశాయి. ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, అర్చకులు సురేశ్, స్కాలర్స్ పాఠశాల కరెస్పాండంట్ కాళ్ళురి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, హేమలత, జి.భాస్కర రెడ్డి, శ్రీసాయి విద్యాసంస్థల అధినేత పల్లా సుధాకర్ రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్, కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, ఓంకార్, పుల్లారెడ్డి, రమణయ్య, రామిరెడ్డి, రాముతో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 24:**



డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో జాతీయగీతం జనగణమన రచించిన శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ గారి మరియు జాతీయ గేయం వందేమాతరం రచించిన శ్రీ బంకించంద్ర చటర్జీ చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించే విధంగా రూపొందించిన జాతీయ గీతం మరియు జాతీయ గేయంను రాజ్యాంగ పరిషత్ 1950 జనవరి 24న ఆమోదించడం జరిగింది. శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాలీ భాషలో రచించారు. ఈ గీతం భారత దేశ సంస్కృతిని, నైసర్గిక స్వరూపాన్ని వివరిస్తుంది. దీనిని మొదటిసారిగా 1911 డిసెంబర్ 27న కలకత్తా మహాసభలో ఆలపించడం జరిగింది. మన జాతీయ గేయం అయిన వందేమాతరం ను బంకించంద్ర చటర్జీ రచించారు. ఈ గీతం స్వాతంత్ర్య సమర పోరాట కాలంలో దేశం మొత్తాన్ని ఉద్రూతలూగించింది. బ్రిటిష్ వారి గుండెల్లో విప్లవ నాదమై పేలింది. జాతీయ గీతాన్ని ఆలపించడం, జాతీయ చిహ్నాలు గౌరవించడం ప్రతి పౌరుడి ప్రథమ కర్తవ్యమని తెలియజేశారు. మన దేశ స్వాతంత్ర్యసమరయోధుల అడుగుజాడల లోనడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. ఆడపిల్లలను రక్షిద్దాం సృష్టిని కాపాడుదాం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ 2009 నుండి ప్రతి సంవత్సరం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహిస్తున్నారని ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశం బాలికలకు పౌష్టికాహారం, విద్య ,వైద్యం అందించడం,అందుకోసం తగిన సౌకర్యాలను కల్పించడం అంతేకాకుండా బాల్య వివాహాలు ,వరకట్నం లాంటి దురాచారాలను నివారించడం, వారిలో చైతన్యం కల్పించడం లాంటి కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు.

# తల్లిదండ్రులూ.....తస్మాత్ జాగ్రత్త !



జనవరి 24, ఆంధ్ర ప్రగతి
భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరితేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానంతో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోటళ్లల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా..బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వృత్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు. భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవనరులను అభివృద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కు పోతున్నారు. అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకి స్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్ధాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతున్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటున్నారు. చురుకుగా, రాటులేదలే కపోతున్నారు. పాఠాలు ఇప్పుడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరి తనాలతో నిండిపోతోంది. తరగతి గది, బడి వాతావరణమంతా యాంత్రికంగా మారింది. పుస్తకాలూ చదవకుండా, గ్రంధపఠనం లేకుండా, పరిసరాల పై అవగాహన లకుండా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా చదివేసి పట్టాలు పుచ్చుకుంటున్నారు. మన తినే అన్నం ఏ ధాన్యం ద్వారా వస్తుందో కూడా తెలియడం లేదు. పాలు ఎలా వస్తాయో తెలియడం లేదు. సెల్‌ఫోన్ పిచ్చిలో పడి మనిషికి మనిషికీ మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారు. నిజానికీ దేశంలోని పిల్లలందరికీ విజ్ఞానం దక్కాలి. వాళ్ల సామర్థ్యాలన్నీ వెలికి రావాలి. వారి మేధస్సుకు పదును పెట్టాలి. ఇవన్నీ కూడా పాఠశాలలో బోధనా తీరుతో..అదికూడా మన ప్రాచీన పద్ధతుల ద్వారానే సాధ్యం అవుతుంది. దీనికి ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత. పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలకు విద్యావ్యవస్థ బలయిపోతోంది. చిన్ననాటి నుంచే కులాల కుంపట్లను రాజేస్తున్నాం. ఇక కులరహిత సమాజం ఎక్కడ పోతుందన్న ఆలోచన చేయడం లేదు. మనం మన పిల్లలకు కావలసిందంతా ఇస్తున్నామనుకుంటున్నాం. విస్తృత ప్రపంచాన్ని వారి ముందు తెరిచి పెడుతున్నామనుకుంటున్నాం.కానీ అది ఎలాంటి విపరిణామాలకు దారితీస్తున్నదో గ్రహిచడం లేదు. నగరాల్లో ఉన్న సెంట్రల్ సిలబస్, కేంబ్రిడ్జ్ వంటి స్కూళ్లతో పోల్చుకుంటే ఇప్పటికీ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కొంత జనరలం నాలెడ్జ అబ్బుతోంది. సెల్‌ఫోన్ కారణంగా మన పిల్లలు మానసిక రుగ్మతకు లోనవుతున్నారు. దీనికితోడు పిజ్జాలు, బర్గర్లు, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటి చెత్త తిండి వల్ల ఊబకాయం పెరిగి అనేక రకాల రోగాలు చేరుతున్నాయి. టీనేజర్లలో ఆత్మహత్యా ప్రయత్నాలు పెరిగాయి. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ముగ్గురు బిడ్డల్లో ఒకరికి కంటి సమస్య తలెత్తు తోంది. ఒకరకంగా ఇదంతా మనం తెచ్చిపెట్టుకున్న సమస్య. ఎక్కువ కాలం ఫోన్లపై గడపడం, బ్లూ లైట్లు, నిద్ర లేమి, ఆటల కొరత ఇవన్నీ మనం కోరి తెచ్చుకొన్న ఉపద్రవాలు. కంటి జబ్బులతో ఇది ఆగడం లేదు. ఈ ఫోన్ల పుణ్యమా అని మన పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారు. హింసాత్మకంగా మారుతున్నారు. పోర్న్ వీడియోలకు బానిసలవుతున్నారు. వారి ప్రవర్తనలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే మన చంటిపిల్లలు కూడా ఫోన్లకు అతుక్కుపోతున్నారు. కిటికీ లోంచి బయటికి చూడ్డం లేదు. అక్కడ వారికే కొత్త లోకమూ కనపడ్డం లేదు. విచిత్రంగా పసిబిడ్డలకు కూడా ప్రపంచం మూసుకుపోతోంది. ఇంతకంటే విషాదం మరోటి ఉండదు. కోవిడ్ రోజుల్లో మనం చెప్పిన ఆన్‌లైన్ పాఠాలు కూడా వారిని మరింతగా ఫోన్లకు బానిసల్ని చేశాయి. మనకు తెలియకుండానే మన పిల్లలు మానసికంగా బలహీనులై పోయారు. టెక్నాలజీ ఏదో గొప్పదనీ, దీన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకందించాలనీ మనమనుకుంటే అది పిల్లల్ని బడికి, కుటుంబానికి, చివరకు స్వతంత్ర ఆలోచనలకు కూడా దూరం చేసింది. ఇప్పుడు కోవిడ్ లేదు. అయినా సెల్ ఫోన్ల జాడ్యం మాత్రం కొనసాగుతోంది. దీనికి దూరం చేయడం కోసం పిల్లల్లో మానసిక పరివర్తనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. సమతు ఆహారం ఇవ్వాలి. వ్యాయామం, నడకను ప్రోత్సహించాలి. ఇలా మనమంతా మన ప్రాచీన అలవాట్లను ముందుకు తెచ్చుకుంటే తప్ప మనుగడ సాగించడం కష్టం. తల్లిదండ్రులు ఈ బిజీ లైఫ్‌లో పిల్లల మనుగడ గురించి ఆలోచించడం లేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాఠశాలల్లో వ్యాపారధోరణి పెరిగింది. అందుకే మనమే మారాలి. పిల్లల కోసం సమయం కేటాయించాలి. ఇంటినుంచే మార్పు రావాలి.

# గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ప్రత్యేకత

## పరేడ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శనకు అనుమతి -ఢిల్లీ వేదికగా ప్రాక్టీస్ చేస్తున్న కళాకారులు



న్యూఢిల్లీ, **జనవరి 24, ఆంధ్ర ప్రగతి**
దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది జరిగే 77వ గణతంత్ర వేడుకుల్లో ఈసారి తెలంగాణ బిడ్డలు ప్రత్యేకంగా నిలవబోతున్నారు. రాష్ట్రపతి, ప్రధాని, ఇతర దేశాధిపతుల ముందు తెలంగాణకే సొంతమైన కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఎన్నో కళారూపాలు రిపబ్లికే డేలో పాల్గొన్నా, తొలిసారి ఒగ్గుడోలు విన్యాసానికి చోటు దక్కింది. ఈ ప్రదర్శన కోసం సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నుంచి ప్రఖ్యాత ఒగ్గు డోలు కళాకారుడు డాక్టర్ ఒగ్గు రవి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది కళాకారులు ఈనెల 8నే ఢిల్లీకి చేరుకున్నారు. ఎముకలు కొరికే చలిలో దాదాపు 15 రోజులుగా కర్తవ్యపథ్ పై ప్రాక్టీస్ చేస్తున్నారు. సుమారు వంద మంది కళాకారులు దేశంలోని వివిధ కళారూపాలతో కలిపి, ఏక్ భారత్ అనే కాన్సెప్ట్ తో కళారూపాన్ని ప్రదర్శించనున్నారు. త్రివిధ దళాలు, పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీస్ కంటింజెట్లకు ఏమాత్రం తీసిపోకుండా, కేవలం తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు ఈసారి కవాతు చేయబోతున్నారు. ఎపి, తెలంగాణ నుంచి మొత్తం 133 మంది పాల్గొంటున్నారు. ఈ టీంను కవాడీ గూడకు చెందిన బీటెక్ మూడో ఏడాది విద్యార్థి భరత్ లీడ్ చేయబోతున్నాడు. డిసెంబర్ 27 న ఢిల్లీ వచ్చిన ఈ టీం దాదాపు నెల రోజులుగా కర్తవ్య పథ్ పై కవాతు చేస్తోంది. భారత గణతంత్ర దినోత్సవాల్లో తొలిసారిగా భారతీయ సినిమా అపూర్వమైన రీతిలో జాతీయ దృష్టిని ఆకర్షించనుంది. ప్రముఖ చలనచిత్ర దర్శకుడు సంజరు లీలా భన్సాలీ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కోసం సినీ శకటాన్ని రూపొందించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు ఈ ప్రత్యేక సినీ శకటానికి ప్రాతినిధ్యం వహించడం విశేషం. 'భారత్ గాథ' అనే భావనతో తీసుకువస్తున్న ఈ శకటానికి కొత్తగా స్వరపరిచిన, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఆలపించిన పాట తోడవుతుంది. జీవన సాంస్కృతిక కథనంగా సినిమా పట్ల భన్సాలీ దార్శనికతకు ఇదొక తార్కాణంగా నిలుస్తుంది.

# చైనాకు బలైపోతావ్ జాగ్రత్త !

## కెనడాను హెచ్చరించిన ట్రంప్



వాషింగ్టన్, **జనవరి 24, ఆంధ్ర ప్రగతి**
మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గుచూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడా, అమెరికాల మధ్య కొంత కాలంగా అసలేమాత్రం పొసగని విషయం తెలిసిందే. ఇక దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ఎడం మరింత పెరిగింది. ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వ తీరును కెనడా ప్రధాని కార్నీ ఎండగట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ నియమాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోందని అన్నారు. దీంతో, ట్రంప్ కూడా అంతేఘాటుగా స్పందించారు. ఇంతకాలం అమెరికా ఇచ్చే అనేక ఉచితాలను అనుభవించిన కెనడా కాస్తంత కృతజ్ఞతతో మసులుకోవాలని అన్నారు. కానీ వారిలో కృతజ్ఞత కనిపించట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తను ప్రతిపాదించిన గో÷-డలెన్ డోమ్‌తో కెనడాకు కూడా రక్షణ లభిస్తుందని అన్నారు. మిసైల్ దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా ప్రభుత్వం గతేడాది తొలిసారిగా ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ ఏర్పాటు చేసుకున్న ఐరోన్ డోమ్ వ్యవస్థ స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. మొదట్లో దీన్ని ఐరన్ డోమ్ ఆఫ్ అమెరికాగా మీడియాలో పేర్కొన్నప్పటికీ ఆ తరువాత ప్రభుత్వం గో÷-డలెన్ డోమ్‌గా పేరు మార్చింది. ఇందుకు అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని కెనడా ప్రభుత్వం భరిస్తే ఆ దేశానికి రక్షణ కల్పిస్తామని తెలిపింది.

# గుంటూరులో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి.. ఆరుగురి అరెస్ట్



గుంటూరు **జనవరి 24, ఆంధ్ర ప్రగతి**
గుంటూరు పట్టాభిపురంలో ఓ వ్యభిచార ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఓ ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి, మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.
పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పండరీపురం 5వ లైనులో కొంతకాలంగా ఆర్గనైజ్డ్ వ్యభిచారం జరుగుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది స్థానిక పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆ ఇంటిపై మెరుపు దాడి చేశారు.
ఈ దాడుల్లో ఒక నిర్వాహకుడు, ఇద్దరు విటులతో పాటు ముగ్గురు మహిళలను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,960 నగదు, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఆరుగురిని తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల నిమిత్తం పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్



**జనవరి 24, ఆంధ్ర ప్రగతి**
భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఆమెతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా కూడా ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ఇరుపక్షాల సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.ఢిల్లీ విమానాశ్రయంలో ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌కు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్వాగతం పలికారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యాలైన భారత్, ఈయూల మధ్య పరస్పర విశ్వాసం, భాగస్వామ్య విలువలతో బంధం బలపడుతోందని భారత విదేశాంగ శాఖ ఈ సందర్భంగా ఎక్స్ లో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ఈయూ విదేశాంగ విధాన చీఫ్ కజా కల్లాస్ కూడా ఢిల్లీకి వచ్చారు.ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నెలకొన్న తరుణంలో ఈయూ నేతల పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. కొద్ది రోజుల క్రితం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈయూ దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. బలమైన భారత్–ఈయూ భాగస్వామ్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించగలదని, సరఫరా గొలుసులను పటిష్టం చేయగలదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు వస్తున్న ఈయూ నేతలు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవుతారు. జనవరి 27న జరగనున్న 16వ భారత్–ఈయూ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీతో కలిసి పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య వాణిజ్యం, భద్రత, సాంకేతికత వంటి అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. దీంతో పాటు భారత్–ఈయూ బిజినెస్ ఫోరమ్‌ను కూడా నిర్వహించనున్నారు.

# సాయిబాబాపై అనుచిత వ్యాఖ్యలు

## బిజెపి నేత మాధవీలతపై ఫిర్యాదు



హైదరాబాద్, **జనవరి 24, ఆంధ్ర ప్రగతి** సినీనటీ, ఏపీ బీజేపీ నేత మాధవిలతపై తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు శిరిడి సాయి భక్తుల ఐక్య వేదిక ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారంపై రామ చందర్ రావు మాట్లాడుతూ.. షిరిడి సాయి బాబాపై అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. మనోభావాలు దెబ్బ తీయడం సరికాదు.. బాబాపై వాఖ్యలకు బీజేపీకి సంబంధం లేదని తెలిపారు. సాయి బాబాపై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మాధవీ లతకు సూచించారు. ఎవరు ఇలాంటి వాఖ్యలు చేసిన వారికి బీజేపీమద్దతు ఉండదు.. ఏకీభవించదని స్పష్టం చేశారు. ఎవరైనా సరే భక్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. సాయి బాబాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి శిరిడి సాయి బాబా ఐక్య వేదిక హెచ్చరికలు జారీ చేసింది. మంచికంటి ధనుంజయ,శిరిడి సాయి భక్త ఐక్య వేదిక అధ్యక్షుడు మాట్లాడుతూ.. సాయి బాబాపై లేనిపోని మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు. సాయి బాబాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఆది సరికాదు.. సాయి బాబా ఆలయంలో జరిగేవి హిందూ పూజలే.. ఇంకేదో పూజలు కాదన్నారు. హిందువులను విడదీసే కుట్రలు చేయకండి.. బాబాను, బాబా భక్తులను హేళన చేయకండి అని కోరారు.

# ఎప్రిల్ 10న స్వయంభు విడుదల



యంగ్ అండ్ డైనమిక్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్-ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజిక్ మాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం. అయితే తాజాగా నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కించింది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న ఈ చారిత్రక గాథ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# బాలకృష్ణ, గోపీచంద్ కాంబినేషన్‌లో 111వ సినిమా

**మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్**



నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ వద్ద మాస్ జాతర మొదలైనట్లే. 'వీరసింహా రెడ్డి' వంటి భారీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 111వ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే, ఈ సినిమా షూటింగ్ విషయంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను సుమారు రూ.170 కోట్ల భారీ బ్జడెట్‌తో ఒక చారిత్రక నేపథ్యం ఉన్న కథతో చేయాలనుకున్నారు. కానీ, ప్రస్తుతం మారిన మార్కెట్ పరిస్థితులు, బ్జడెట్ లెక్కల దృష్ట్యా ఆ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ సిద్ధం చేశారు. ఇటీవలే దర్శకుడు వినిపించిన ఈ కొత్త కథకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'వృద్ధి సినిమాస్' ధృవీకరించింది. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక హీరోయిన్ విషయానికి వస్తే, పాత కథ ప్రకారం నయనతారను ఎంపిక చేసినప్పటికీ, ఇప్పుడు కథ మారడంతో ఆమెనే కొనసాగిస్తారా లేక కొత్త హీరోయిన్‌ను తీసుకుంటారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఏదేమైనా, బాలయ్య మార్క్ పవర్‌ఫుల్ డైలాగులు, గోపీచంద్ టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త చాప్టర్ ప్రారంభమైంది : సుస్మిత కొణిదెల



టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ తార స్థాయిలో ఉంటుంది. ఆయన నుంచి సినిమా వస్తుందంటే చాలు... థియేటర్లు పండుగ వాతావరణంతో నిండిపోతాయి. అలాంటి అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్‌గా మారింది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లింది. ఫ్యామిలీ ఆడియెన్స్‌కు నచ్చే కామెడీ, మెగాస్టార్ మాస్ టైమింగ్, భావోద్వేగాలకు తగ్గ కథనం కలిసి సినిమాకు బలంగా నిలిచాయి. దీనికి తోడు విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించడం ప్రేక్షకులకు అదనపు ఆకర్షణగా మారింది. బాక్సాఫీస్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ప్రాంతీయ చిత్రాల చరిత్రలోనే అరుదైన రికార్డులను నమోదు చేస్తూ, సంక్రాంతి సీజన్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.

ఇక ఈ ఘన విజయం నిర్మాతలకు కూడా కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ చిత్రాన్ని నిర్మించిన సుస్మిత కొణిదెల, తన నిర్మాణ సంస్థ 'గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్' కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. 'న్యూ చాప్టర్ బిగిన్స్' అంటూ సోషల్ మీడియా ద్వారా ఆఫీస్ ఫోటోలు షేర్ చేస్తూ, భవిష్యత్తులో ఈ బ్యానర్ నుంచి మరిన్ని భారీ సినిమాలు రాబోతున్నాయని సంకేతాలు ఇచ్చారు. షైన్ స్క్రీన్‌తో కలిసి ఈ సినిమాను నిర్మించిన గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, తొలి ప్రయత్నంలోనే ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించింది.




# రాజాసాబ్ నుంచి సహనా సహనా వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతి కానుకగా బాక్సాఫీసు ముందుకొచ్చిన చిత్రాల్లో 'ది రాజాసాబ్' ఒకటి. ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కించిన చిత్రమిది. ఇందులోని మెలొడీ 'సహనా సహనా' ఫుల్ వీడియో విడుదలైంది. ప్రభాస్- నిధి అగర్వాల్‌పై రూపొందించిన సాంగ్ ఇది. ఈ చిత్రం మంచి టాక్‌తో ప్రభాస్ మేనరిజాన్ని బాగా ఎలివేట్ చేసింది. మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినమా థియేటర్లలో ఆడుతోంది.

**'కమిటీ కుర్రోళ్లు' తర్వాత నిహారిక కొత్త సినిమా..**

# ఆకట్టుకుంటున్న 'రాకాస' గ్లింప్స్




'కమిటీ కుర్రోళ్లు' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత నిర్మాతగా నిహారిక కొణిదెల మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. ఆమె నిర్మాణ సంస్థ 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై సంగీత్ శోభన్ హీరోగా 'రాకాస' అనే సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. గ్లింప్స్ ప్రారంభంలో "ప్రతీ కథలో ఒక సమస్య, దాన్ని పరిష్కరించడానికి ఒక వీరుడు ఉంటాడు" అంటూ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో మొదలవుతుంది. ఆ వీరుడు తనేనంటూ సంగీత్ శోభన్ ఎలివేషన్ ఇచ్చుకోవడం ఆసక్తి రేపుతుంది. అయితే, ఆ వెంటనే కథ సెటైరికల్, కామెడీ టర్న్ తీసుకోవడంతో గ్లింప్స్ సరదాగా సాగుతుంది. దీన్నిబట్టి సంగీత్ శోభన్ తనదైన కామెడీ టైమింగ్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించనున్నట్లు స్పష్టమవుతోంది.

మానస శర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, నిహారికతో కలిసి ఉమేశ్‌కుమార్ బన్సల్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ క్రేజీ ఎంటర్‌టైనర్‌ను ఏప్రిల్ 3న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.



# వివాదంలో 'బలగం' వేణు..!

'బలగం' వంటి సున్నితమైన, గుండెను తాకే చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దర్శకుడు, నటుడు వేణు యెల్దండి ఇప్పుడు తన రెండో సినిమా 'ఎల్లమ్మ'తో ఫుల్ బిజీగా ఉన్నారు. తెలంగాణ సంస్కృతి, భక్తి భావాలను నేపథ్యంగా తీసుకుని రూపొందుతున్న ఈ పీరియాడిక్ డ్రామాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌ను 'పర్శి' అనే పవర్‌ఫుల్ మాస్ పాత్రలో పరిచయం చేయడం ఇప్పటికే పెద్ద సర్‌ప్రైజ్‌గా మారింది. ప్రస్తుతం సినిమా షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో 'ఎల్లమ్మ' షూటింగ్‌కు సంబంధించిన ఓ తాజా అప్‌డేట్ ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. వేణు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అనుకోకుండా వివాదానికి దారి తీశాయి. ఆ ఫోటోల్లో తెలంగాణలోని ఒక పురాతన ఆలయ ప్రాంగణంలో షూటింగ్ జరుగుతున్నట్లు కనిపించగా, అక్కడ వేణు షూస్ వేసుకుని ఉండటం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. పవిత్రమైన దేవాలయ ప్రాంగణంలో షూస్ ధరించడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అంటూ కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలంటూ సోషల్ మీడియాలో డిమాండ్లు మొదలయ్యాయి. దీంతో ఈ అంశంపై నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. ఒక వర్గం మాత్రం వేణును సమర్థిస్తోంది. సినిమా షూటింగ్ సమయంలో భారీ లైటింగ్ సెటప్‌లు, ఎలక్ట్రికల్ వైర్లు, ఇతర సాంకేతిక పరికరాలు ఉండటంతో భద్రత కోసమే షూస్ వేసుకోవాల్సి వస్తుందని వారు వాదిస్తున్నారు. ఇది అవమానించే ఉద్దేశంతో చేసిన పని కాదని, పూర్తిగా సేఫ్టీ కారణాల వల్లే జరిగిందని చెబుతున్నారు. ఏదేమైనా, 'బలగం'తో అందరినీ ఒక్కటిగా చేసిన వేణు యెల్దండి, ఇప్పుడు 'ఎల్లమ్మ' షూటింగ్ ఫోటోల కారణంగా వివాదంలో చిక్కుకోవడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.




# ధురంధర్‌ను మించిన బోర్డర్-2

దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ.32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ.28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో - పాక్ యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబరు 5న విడుదలైన ఈ సినిమా రూ.1300? కోట్లు రాబట్టింది.